క్లుప్తంగా

నీట్ అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యులు

మార్కాపురం టౌన్: నీట్ పరీక్షకు హాజరవుతున్న మార్కాపురంలోని జ్ఞానశ్రీ నీట్, ఐఐటీ అకాడమీ విద్యార్థులకు బుధవారం ప్రముఖ వైద్యులు దర్శి రామకృష్ణ, పి.లత, ఫణీంద్రారెడ్డి పలు సూచనలు చేశారు. జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, మెరుగైన ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు సబ్జెక్టుకు సంబంధించి మెళకువలు వివరించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ మల్లికార్జునరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.

గోశాలకు పశుగ్రాసం అందజేత



పశుగ్రాసం అందిస్తున్న ట్రస్టు సభ్యులు

తర్లుపాడు: మండలంలోని కేతగుడిపి కేధారేశ్వరస్వామి ఆలయంలోని గోమాతలకు కంభంకు చెందిన స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని బుధవారం అందించారు. ముఖపుస్తక మిత్రుల ఆర్థిక సహకారంతో గత కొన్నేళ్లుగా గోమాతలను కాపాడుకుంటూ వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు తల్లం వెంకట రామకృష్ణారావు, ఉపాధ్యక్షులు భూపని కాశయ్య, కోశాధికారి బీవీ రంగయ్య, గోశాల ప్రతినిధులు కొల్లి చెంచిరెడ్డి, విజయ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి నిత్యావసర వస్తువులు అందజేత



వృద్ధులతో కలిసి కేక్ కట్ చేస్తున్న దాతలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని పీఆర్ కాలనీలో గల సంజీవిని వృద్ధాశ్రమంలో పట్టణానికి చెందిన యడవల్లి బాలు అతడి స్నేహితుడు గంటెన రవి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. నూతన సంవత్సరం వేడుకలను వృద్ధుల సమక్షంలో నిర్వహించాలనే ఉద్దేశంతో వారి మధ్య కేక్ కట్ చేసి, నిత్యావసర వస్తువులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఓబులాపురం రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో పల్లె పట్నం అనే తేడా లేకుండా అన్ని చోట్లా సందడి నెలకొంది. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు బాణసంచా మోత, యువత కేరింతల నడుమ 2024వ సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు పలికారు. నూతన సంవత్సరంలో తొలిరోజుబుధవారం యువకులు, విద్యార్థులు, పెద్దలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఇష్టదైవాలను పూజించి, ప్రార్థించి మంచి జరగాలని కాంక్షించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వారి నివాసాలు, కార్యాలయాలకు పార్టీ శ్రేణులు, సిబ్బంది క్యూకట్టారు. దుకాణాలను పూలు,రంగు కాగితాలతో శోభాయమానంగా అలంకరించారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు తమ ఇళ్ల ముందు రంగవల్లులను తీర్చిదిద్దారు.

ఆశలు తీరాలి.. ఆశయాలు నెరవేరాలి!



అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న పార్టీ నాయకులు

- కొత్త ఆశలకు ఊపిరిపోస్తూ న్యూ ఇయర్ వేడుకలు
- ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు శుభాకాంక్షల వెల్లువ
- బాణసంచా కాల్చి, కేకులు కట్ చేసి సంతోషాన్ని పంచుకున్న యువత

మార్కాపురం:

నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. మార్కాపురంలోని అన్నా నివాసం, పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకులను వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డితో కలిసి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో అన్నా కృష్ణచైతన్య, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, ఎస్.శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బీసీ జాతీయ సంఘం కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్, డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, పత్తి రవిచంద్ర, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, తర్లుపాడు ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి, సర్పంచ్ దూదెకుల మస్తాన్, అక్బర్‌అలీ, కొనకనమిట్ల ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ ఎడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ శంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను ఆయన నివాసంలో మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, జార్జి కళాశాల సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డిని మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, ఏపీ పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యులు వెన్నా హనుమారెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పలువురు అధికారులు కలిసి సన్మానించారు. డీఎస్పీ యు.నాగరాజుకు సీఐలు, ఎస్సైలు శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ, సీపీఎం కార్యాలయాల్లోనూ న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు.

'అన్నా'కు పొదిలి నేతల శుభాకాంక్షలు

పొదిలి రూరల్: వైఎస్సార్‌సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబును పొదిలి మండల నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పొదిలిలోని విశ్వనాథపురంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి నివాసంలో బుధవారం నూతప సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొదిలి, కొనకనమిట్ల మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి తదితరులు సన్మానించారు.

వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పొదిలి: పొదిలిలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డిని ఆయన నివాసంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసులరెడ్డి, కేవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, కాపు సంఘ నాయకుడు శ్రావణి వెంకటేశ్వర్లు గృహాల వద్ద వేడుకలు జరిగాయి. వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్‌ను ఉడుముల శ్రీనివాసులరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ నాయకులు బండి పెద్దిరాజులు, పగడాల గోపాలరెడ్డి, గొల్లపల్లి శ్రీను, బాదం రఘురామిరెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, ఎం.శివారెడ్డి, కె.వెంకట రామిరెడ్డి, జి.సుబ్బారెడ్డి, బి.యోగిరెడ్డి, పప్పుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఉడుముల శ్రీనివాసులరెడ్డికి మండల పార్టీ నేతలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి తదితరులకు స్థానిక నేతలు శుభాకాంక్షలు చెప్పారు. మండలంలోని గొట్లగట్టు కేజీబీవీలో బుధవారం ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

గిద్దలూరు రూరల్: గిద్దలూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నియోజకవర్గ ప్రజలు కొత్త సంవత్సరంలో ఆనందంగా గడపాలని కేపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, పులి రామకృష్ణారెడ్డి, ఓబుల్‌రావు, అర్థవీడు మాజీ ఎంపీపీ రవికుమార్‌యాదవ్, సీఆర్‌ఐ మురళి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, స్వామి రంగారెడ్డి, ముడియం వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి, పగడాల వెంకటేశ్వర్లు, సూరేపల్లె రామకృష్ణ, కౌన్సిలర్ బాలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గిద్దలూరులోని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పిడతల రాంభూపాల్‌రెడ్డి, పగడాల రామయ్య, పాదలకుంటపల్లెలో ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి నివాసాల్లో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకల సందడి నెలకొంది. అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ నిషాకుమారికి ఆ శాఖ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ కె.సురేష్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

బేస్తవారిపేట: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేక్‌లు కట్ చేశారు. ఎంపీపీ కార్యాలయంలో వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బి.వెంకట రాజయ్య, ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు, ఎంఈఓలు కాశయ్య, సీహెచ్ రమణారెడ్డి, తహసీల్దార్ జితేంద్రకుమార్‌కు సిబ్బంది, వివిధ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

కంభం: నూతన సంవత్సర వేడుకలను బుధవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ నివాసంలో సర్పంచులు, ఎంపీటీసీలు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచులు పల్నాటి బోడయ్య, మహబూబ్‌పీరా, రసూల్, ఎంపీటీసీలు ఆసియా, ఖాసింబీ, నాగరాజు, రామ్మూర్తి, నాయకులు డిష్‌బాబు, బాషు, బొర్రా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. కంభం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యేలం వెంకటేశ్వర్లు, ఎంజీ బీఈడీ కళాశాల కరస్పాండెంట్ గఫార్ అలీఖాన్, కేవీ రమణారెడ్డి తదితరులు మార్కాపురంలో అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



అన్నా రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న పొదిలి మండల నాయకులు



మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న నేతలు



మాజీ ఎమ్మెల్యే ఉడుములకు శుభాకాంక్షలు తెలుపుతున్న కొనకనమిట్ల నాయకులు



మాజీ మంత్రి సురేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జార్జి కాలేజీ సిబ్బంది



మాజీ ఎమ్మెల్యే అన్నావెంకటరాంబాబును సన్మానిస్తున్న కంభం నాయకులు



మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ కృష్ణ, షంషేర్ ఆలీబేగ్



పొదిలిలో వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉడుముల



కంభంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలు



గిద్దలూరు : తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రెవెన్యూ సిబ్బంది



గొట్లగట్టు కేజీబీవీలో కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ



బేస్తవారిపేటలో ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

దేవుడా.. చల్లగా చూడయ్యా..!

కొత్త సంవత్సరం సందర్భంగా మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని ఆలయాలు, మసీదులు, చర్చిలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు, ప్రార్థనలు చేశారు. నూతన ఏడాదిలో అంతా శుభమే జరగాలని ఆకాంక్షిస్తూ తమ ఇష్టదైవాలను ప్రార్థించారు.

- ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో భక్తుల పూజలు, ప్రార్థనలు

మార్కాపురం టౌన్: పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్‌లో ఉన్న తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చిలో నూతన సంవత్సర ఆరాధనను బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి వాచ్‌నైట్ ఆరాధన ఏర్పాటు చేశారు. పాస్టర్ పులుకూరి అమృత్‌తేజ్ దైవ వర్తమానాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దేవరకొండ సామ్యేలు, ఉపాధ్యక్షుడు గుర్రం ఆర్థర్, కార్యదర్శి పులుకూరి జయరావు, కోశాధికారి రామస్వామి, సంఘ సభ్యులు పోలయ్య, సతీష్, శరత్‌కుమార్, ప్రదీప్, విజయకుమారి, సుజాత కుమారి, యూత్ డైరెక్టర్ దేవరకొండ సౌమ్య, సండే స్కూల్ సూపరింటెండెంట్ గంగా భవానీ, క్వయర్ డైరెక్టర్ పుప్పాల వరప్రసాద్, స్త్రీల సమాజం అధ్యక్షురాలు సలోమి ప్రసాద్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని ఈగలపాడులో సంఘమేశ్వరాలయం, అన్నవరం రామాలయం, రామాపురం దేవాలయానికి ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కొనకనమిట్ల: ప్రసిద్ధి చెందిన వెలుగొండస్వామి ఆలయంలో శ్రీవారిని భక్తులు బుధవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వెలుగొండలో భక్తుల సందడి నెలకొంది. కొనకనమిట్ల, గొట్లగట్టు, పెదారికట్ల శివాలయాల్లోనూ పెద్ద సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

గొట్లగట్టు సియోను ప్రార్థనా మందిరంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి ప్రార్థనలు చేశారు. దైవ మార్గంలో నడవాలని పాస్టర్లు మారంరెడ్డి కాశిరెడ్డి, జాన్, దానియేలురాజు విశ్వాసులకు సూచించారు.



మార్కాపురం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో విశ్వాసుల ప్రార్థన



ఈగలపాడు సంఘమేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వెలుగొండలో పూజలు చేస్తున్న భక్తులు



గొట్లగట్టు సియోను ప్రార్థన మందిరంలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

శతమానం భవతి!

గిద్దలూరు రూరల్: గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దివంగత దప్పిలి పాండురంగారెడ్డి సతీమణి లక్ష్మమ్మ 99 ఏళ్లు పూర్తి చేసుకుని జనవరి 1వ తేదీన నూరవ పడిలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా బుధవారం గిద్దలూరులోని ముత్తుముల భాస్కర్‌రెడ్డి కల్యాణ మండపంలో శత వసంత మహోత్సవం ఘనంగా నిర్వహించారు. లక్ష్మమ్మ 1994–99 మధ్య కాలంలో ఎంపీపీగా పనిచేశారు. దప్పిలి భాస్కర్‌రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



లక్ష్మమ్మతో కుటుంబ సభ్యులు

ఘనంగా అయ్యప్ప స్వామి నగరోత్సవం



అయ్యప్ప స్వామి నగరోత్సవంలో భక్తులు

పొదిలి: స్థానిక అయ్యప్ప స్వామి పీఠం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్వామివారి నగరోత్సవం ఘనంగా నిర్వహించారు. మాలధారణ స్వాములు శరుణు వేడుతూ నగరోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం చిన్న బస్టాండ్, పాతూరు ప్రధాన రహదారి, పెద్ద బస్టాండ్, రథం రోడ్డు మీదుగా నగరోత్సవం సాగింది. గురుస్వాములు యక్కలి శేషగిరిరావు భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయ పూజారులు మురళీ కృష్ణమాచార్యులు, వాసు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గంజి సుబ్బారావు, నరేష్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడికి గాయాలు

గిద్దలూరు రూరల్: బైక్ అదుపుతప్పి పడిపోవడంతో ఓ యువకుడికి గాయాలైన సంఘటన బుధవారం గిద్దలూరు మండలంలోని ముండ్లపాడు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. వైఎస్సార్ జిల్లా కలశపాడు మండలం రామాపురం గ్రామానికి చెందిన అంకిరెడ్డి అనే యువకుడు బైక్‌పై గిద్దలూరుకు వస్తున్నాడు. ఈ క్రమంలో ముండ్లపాడు సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.